---

చెలులెల్లా జూచి సంతోసించి మెచ్చి పొగడేరు

చెలులెల్లా జూచి సంతోసించి మెచ్చి పొగడేరు కలిగె మీకు మేలము కలకాలము ||పల్లవి||

చెలియ నీవద్దనుండి సెలవి నవ్విన నవ్వు వెలలేని వలపుల వెన్నెల పువ్వు
అలవోక నీమీదనంట జూచినచూపు తలకొన్న జవ్వనమదము తరితీపు ||చెలు||

పొంచి నీదేవులు నీతో బూచి యాడినపలుకు వంచి తీసిన మరువాడి చిలుకు
అంచ నీయెదుట బచరించిన సింగారము పంచల పదారువన్నె బంగారము ||చెలు||

వనిత నీతోబెనగి వలలబెట్టిన యాస మునుకొన్న తమితోడ ముత్తేల నేస
చనవిచ్చి శ్రీవేంకటేశ్వర యీకెనేలితివి చెనకురతిమెండు చెరకున బండు ||చెలు||



Contributed By: Somayajulu Sistla

www.telugulyrics.org